ChimataMusic.com
Patha Patala Parnasala

# నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ

చిత్రం: మంచిమనుషులు (1974)

పాడినవారు: బాలు

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ

ఎన్నిసార్లో అనుకున్నా.. మనసు రాక మానుకున్నా

మనసు రాక మానుకున్నా

నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ

ఎన్నిసార్లో అనుకున్నా.. మనసు రాక మానుకున్నా

మనసు రాక మానుకున్నా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నువ్వు విడిచి వెళ్ళినా.. నీ రూపు చెరిగిపోలేదు

నువ్వు మరలి రాకున్నా.. నీ చోటెవ్వరికీ ఇవ్వలేదు

నువ్వు విడిచి వెళ్ళినా.. నీ రూపు చెరిగిపోలేదు

నువ్వు మరలి రాకున్నా.. నీ చోటెవ్వరికీ ఇవ్వలేదు

తలుపు తెరిచి ఉంచుకొని తలవాకిట నిలుచున్నా

వలపు నెమరు వేసుకుంటూ నీ తలపులలో బ్రతికున్నా

నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ

ఎన్నిసార్లో అనుకున్నా.. మనసు రాక మానుకున్నా.. మనసు రాక మానుకున్నా

చరణం 2:

ఎందుకిలా చేశావో నీకైనా తెలుసా
నేనెందుకింకా ఉన్నానో నాకేమో తెలియదు

ఎందుకిలా చేశావో నీకైనా తెలుసా
నేనెందుకింకా ఉన్నానో నాకేమో తెలియదు

నేను చచ్చిపోయినా నా ఆశ చచ్చిపోదులే
నిన్ను చేరువరకూ నా కళ్ళు మూత పడవులే

నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ
ఎన్నిసార్లో అనుకున్నా.. మనసు రాక మానుకున్నా.. మనసు రాక మానుకున్నా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 3:

గొండెలోన చేశావు ఆరిపోని గాయాన్ని
మందుగా ఇచ్చావు మన వలపుపంట పసివాణ్ణి

గొండెలోన చేశావు ఆరిపోని గాయాన్ని
మందుగా ఇచ్చావు మన వలపుపంట పసివాణ్ణి

ఆ లేతమనసు తల్లి కోసం తల్లడిల్లుతున్నది
నీ తల్లిమనసు తెలియకనే దగ్గరౌతున్నది

నిన్ను మరిచిపోవాలనీ.. అన్ని విడిచి వెళ్ళాలనీ
ఎన్నిసార్లో అనుకున్నా.. మనసు రాక మానుకున్నా.. మనసు రాక మానుకున్నా